## క్లుప్తంగా

### రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక


మేకల జంగారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామంలో రెడ్డి సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మేకల జంగారెడ్డి, ఉపాధ్యక్షుడిగా నోముల సైదుల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మేకల భూపాల్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా వంగేటి దామోదర్‌రెడ్డి, కోశాధికారిగా జిట్ట సత్యంరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బద్దం భూపాల్‌రెడ్డి, వారాల సుధాకర్‌రెడ్డి, వంగేటి దయాకర్‌రెడ్డి, బద్దం కొండల్‌రెడ్డి, యలమ బాల్‌రెడ్డి, యలమ సత్తిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, వారాల యాదిరెడ్డి, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ వారాల నర్సిరెడ్డి, వంగేటి జంగారెడ్డి పాల్గొన్నారు.

### నూతన కమిటీల ఎన్నిక

వలిగొండ : మండల కేంద్రంలో ఐద్వా మండల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. జిల్లా కార్యదర్శి బట్టుపెల్లి అనురాధ ఆధ్వర్యంలో మండల, పట్టణ కమిటీలను ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షురాలుగా కర్నాటి మధ్యారాణి, మండల కార్యదర్శిగా బూడిద మణెమ్మ, ఉపాధ్యక్షులుగా సిర్పంగి నిర్మల, మెట్టు లక్ష్మమ్మ, భూమి మాధవి, సహాయ కార్యదర్శులుగా దుబ్బ లత, శీలం ఇందిర, గర్దాసు నర్మద, మండల కోశాధికారిగా కలుకూరి లక్ష్మమ్మ, పట్టణ కమిటీ అధ్యక్షురాలిగా శీలం ఇందిర, కార్యదర్శిగా గర్దాసు నర్మద, ఉపాధ్యక్షులుగా వేముల లలిత, ములుపోజు కవిత,సహాయ కార్యదర్శులుగా కూర మంగమ్మ, అపర్ణ, కోశాధికారిగా ధ్యానబోయిన రేణుకను ఎన్నుకున్నారు.

**జిల్లా ఉపాధ్యక్షుడిగా యుగేంధర్**

గుండాల : సమాచార హక్కు చట్టంయాక్టివ్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన గౌలికార్ యుగేంధర్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల గణేష్ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా యుగేంధర్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

### కోలాట కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

ఆలేరురూరల్ : ప్రభుత్వం కోలాట కళాకారులను ఆదుకోవాలని తెలంగాణ ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ అన్నారు. ఆదివారం మండలంలోని శారాజీపేట గ్రామంలో కోలాట కళాకారుల జిల్లాస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వా ఆయన మాట్లాడుతూ లక్ష్మీనరసింహాస్వామి బ్రహ్మోత్సవాల్లో కోలాట కళాకారులకు అవకాశం కల్పించాలన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమలో రేణుక, ఆండాలు, ఉమా, కవిత, సరూప, అనిత, లక్ష్మి, ఉపేంద్ర, కవిత పాల్గొన్నారు.

### మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి

యాదగిరిగుట్ట రూరల్: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బేజాడి వినోద అన్నారు. ఆదివారం మండలంలోని కాచారం గ్రామంలో ఆ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు తమ హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. అనంతరం మహిళా హక్కులకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మహిళా నాయకురాలు బండారు మణెమ్మ, సర్దార్, యాదమ్మ, సత్తెమ్మ, పద్మ, హేమలత, రుతు, లత, ఫర్జానా బేగం, విమల, జరీనా బేగం, యశోద, ఆజాద్, భాను,ఊర్విజ, సహస్ర పాల్గొన్నారు.

### గుర్తింపుకార్డులు ఇవ్వాలి

భువనగిరి : కౌలు రైతులకు గుర్తింపుకార్డులు ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లూరి రాజయ్య అన్నారు. ఆదివారం మండలంలోని అనంతారం గ్రామంలో ఏర్పాటు చేసిన కౌలు రైతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలన్నారు. గుమ్మడి సురేందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కౌలు రైతులు సత్యనారాయణరెడ్డి, ఐలయ్య, వెంకటేష్, బాలకృష్ణ, శివకృష్ణ, రాములు, నవీన్ పాల్గొన్నారు.

### వాటర్ ప్లాంట్ ప్రారంభం

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండాపురం గ్రామంలో ప్రముఖ పారిశ్రామికవేత్త ఎగమాటి రాంరెడ్డి రూ.50 వేలు, రిటైర్డ్ ఎంఈఓ మన్నె అంజయ్య రూ.50 వేలు ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మాజీ కౌన్సిలర్ దబ్బెటి విజయరమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మసీద్ షెడ్డు నిర్మాణానికి విరాళం

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పద్మశాలీ కాలనీ సమీపంలోని మసీద్ – ఎ – నూర్ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణం కోసం ప్రముఖ వ్యాపారవేత్త ఎగమాటి రాంరెడ్డి ఆదివారం రూ.1.50 లక్షల విరాళాన్ని మసీద్ కమిటీ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మసీద్ కమిటీ సభ్యులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డి.సమీరుద్దీన్, మునీరోద్దీన్, ఎం.డి.ఖలీల్, ఎం.డి.షాకీరుద్దీన్, జహంగీర్ పాషా, అమీర్, జాని, అబ్బాస్, అలీమోద్దీన్, ఖయ్యూం, షరీఫ్, ఇమ్రాన్, ఖదీర్, సలీమ్ పాల్గొన్నారు.

# బాబోయ్.. శునకాలు

- యాదగిరిగుట్ట మండలంలో వీధికుక్కల స్వైరవిహారం
- వీధుల్లోకి వెళ్లాలంటే జంకుతున్న జనం
- మూగజీవాలపైనా దాడి..
- కుక్కల బెడదను నివారించాలని స్థానికుల వేడుకలు


యాదగిరిగుట్టలోని ఓ వీధిలో గుంపులుగా సంచరిస్తున్న కుక్కలు


దాతర్‌పల్లిలో కుక్కల దాడిలో మృతి చెందిన గొర్రె పిల్లలు (ఫైల్)

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. మండలంలోని దాతర్‌పల్లి, రాళ్లజనగాం, కాచారం, మైలార్ గడ్డ తండా గ్రామాల్లో పరిస్థితి మరీ దారుణంగా ఉంది. ఆయా గ్రామాల్లో కుక్కలు విపరీతంగా పెరిగిపోయి వీధుల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. దీంతో ఇళ్ల నుంచి బయటకు వెళ్లి రావాలన్నా ఆచితూచి ముందుకు అడుగేయాల్సిన పరిస్థితి నెలకొంది. పిల్లలను బయటకు పంపించాలన్నా ఎప్పుడు ఏ కుక్క ఎక్కడినుంచి వచ్చి దాడికి చేస్తుందేమోనన్న భయంతో ఆయా గ్రామాల ప్రజలు కాలాన్ని వెళ్లదీస్తున్నారు. కుక్కలు బెడద రోజు రోజుకు అధికమవుతున్న ఎవరూ ఈ సమస్యను పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు.

**మూగ జీవాలపైనా..**

గ్రామాల్లోని మూగ జీవాలపైనా కుక్కలు దాడి చేస్తున్నాయి. పలువురు రైతులకు ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, కోళ్లు మృత్యువాత పడిన సంఘటనలు సైతం ఉన్నాయి. రాత్రి సమయాల్లో గొర్రెల మందలపై దాడి చేస్తుండడంతో మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. దీంతో గొర్రె ల కాపరులు ఆర్థికంగా నష్టపోతున్నారు. కుక్క ల దాడి నుంచి గొర్రెలను, మేకలను కాపాడుకునేందుకు తంటాలు పడుతున్నారు. రాత్రి సమయాల్లో పాకల వద్దనే కాపలా పడుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు స్పందించి కుక్క ల బెడదను నివారించాలని పలువురు కోరుతున్నారు.

**ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు..**

- మండలంలోని దాతర్‌పల్లి గ్రామానికి చెందిన గుంటి మల్లయ్యకు చెందిన గొర్రెల మందపై ఇటీవల కుక్కలు దాడి చేశాయి. దీంతో మందలోని 20గొర్రె పిల్లలు మృతి చెందాయి. రూ. లక్ష రూపాయలకు పైగా నష్టం వాటిల్లిందని రైతు వాపోయాడు.
- దాతర్‌పల్లిలో చుక్కల రాజుకు చెందిన గొర్రెలు, మేక పిల్లల మందపై కుక్కలు దాడి చేయడంతో 16 గొర్రెలు మృతి చెందాయి.
- కాచారంలో దడిగె అయిలయ్యకు చెందిన గొర్రెల మందపై రాత్రి సమయంలో వీధి కుక్కలు దాడి చేశాయి. దీంతో మందలోని 16 గొర్రెలు మృతి చెందాయి. యజమానికి రూ.1.50లక్ష నష్టం వాటిల్లింది.

**కుక్కల బెడదను అరికట్టాలి**



గ్రామాల్లో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. రాత్రి సమయాల్లో గొర్రెల మందలపై దాడి చేస్తుండడంతో గొర్రెల కాపరులు నష్టపోతున్నారు. కుక్కలను నియంత్రించాలని కోరుతున్నాం.

– మద్దెపురం రాజు, గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా కార్యదర్శి

**ప్రభుత్వం ఆదుకోవాలి**



గొర్రెలను తీసుకుని బయటకు వెళ్లిన సమయంలో పాకలోని గొర్రె పిల్లలపై కుక్కలు దాడి చేసి 20 గొర్రె పిల్లలను చంపివేశాయి. దీంతో సుమారుగా లక్ష రూపాయల నష్టం వాటిల్లింది. ప్రభుత్వం తగిన నష్ట పరిహారం చెల్లించి ఆదుకోవాలని కోరుతున్నాం.

– గుంటి మల్లయ్య, దాతర్‌పల్లి

**ఇబ్బందులు పడుతున్నాం**



వీధి కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. మూగ జీవాలైన గొర్రెలు, మేకలు, లేగ దూడలపై దాడులకు పాల్పడుతున్నాయి. కుక్కల బెడద వలన ఇబ్బందులు పడుతున్నాం. గొర్రెల మంద వద్దనే రాత్రి సమయంలో కాపాలా ఉండి, మందలను కాపాడుకునే పరిస్థితి నెలకొంది. కుక్కలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి.

– చుక్కల రాజు, దాతర్‌పల్లి

## రాజీవ్‌గాంధీ పాలనలో సాంకేతిక విప్లవం

- ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి


రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట : మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ పాలనలోనే దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలకడం జరిగిందని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశం తెలిపారు. రామన్నపేటలో ఏర్పాటు చేసిన రాజీవ్‌గాంధీ విగ్రహాన్ని ఆదివారం వారు ఆవిష్కరించి మాట్లాడారు. రాజీవ్‌గాంధీ సాహసోపేతమైన నిర్ణయం వల్ల యువత విదేశాల్లోనూ ఉపాధి అవకాశాలు లభించాయని వివరించారు. రాజీవ్ గాంధీ ఆశయసాధనకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, విగ్రహదాత వనం హర్షినీచంద్రశేఖర్ పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ జమీరొద్దీన్ నాయకులు గంగుల వెంకటరాజిరెడ్డి, జినుకల ప్రభాకర్, గాదె శోభారాణి, గంగుల క్రిష్టారెడ్డి, మేడి రవిచంద్ర, గుత్తా నర్సింహారెడ్డి, గోదాసు పృథ్వీరాజ్, మదూరి జ్యోతి, తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, ఎండీ అక్రం, నాజర్, కోట సుధాకర్, బట్టె సంతోష్, బొడ్డు శంకరయ్య, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరీశుడిపై ప్రభుత్వానికి భక్తి లేదు


మాట్లాడుతున్న కర్రె వెంకటయ్య

యాదగిరిగుట్ట: యాదగిరి శ్రీలక్ష్మీనరసింహస్వామిపై ముఖ్యమంత్రి, మంత్రులకు ఏమాత్రం భక్తి లేదని, ఉంటే ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు ఎందుకు తీసుకురాలేదని బీఆర్‌ఎస్ యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ప్రశ్నించారు. ఆదివారం యాదగిరిగుట్ట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఎప్పుడైనా శ్రీస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో నిర్వహించే తిరుకల్యాణానికి ప్రభుత్వం తరఫున సీఎం, మంత్రులు పట్టు వస్త్రాలు తీసుకు వచ్చే సంప్రదాయం ఉండేదని.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సంప్రదాయాన్ని తుంగలో తొక్కిందని ఆరోపించారు. కనీసం దేవాదాయశాఖ మంత్రి కూడా కల్యాణంలో పాల్గొనకపోవడం శోచనీయమన్నారు. కల్యాణోత్సవంలో ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించే సమయంలో కాంగ్రెస్ నేత బీర్ల శంకర్, ఈరసారపు యాదగిరిగౌడ్ ఏ హోదాలో కల్యాణవేదిక పైకి వచ్చారో ఈఓ సమాధానం చెప్పాలన్నారు. పట్టువస్త్రాలు స్వామివారికి సమర్పించే క్రమంలో మండపంపై కాకుండా అర్చకులు కిందికి దిగివచ్చి స్వీకరిస్తారని, కానీ.. అందుకు విరుద్ధంగా జరిగిందన్నారు. గత బీఆర్‌ఎస్ పాలనలో శ్రీస్వామి వారి కల్యాణానికి ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖ మంత్రి, జిల్లా మంత్రులు వచ్చారని.. కానీ.. మండపం పైకి వెళ్లలేదన్నారు. సమావేశంలో మదర్ డెయిరీ మాజీ చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి, మారెడ్డి కొండల్ రెడ్డి, గుణగంటి బాబురావుగౌడ్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం


ఆలేరురూరల్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఆలేరురూరల్: పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2000–01 ఎస్సెస్సీ బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఆత్మీయ సమ్మేళనంలో ఉపాధ్యాయులు మల్లేషం, భద్రమ్మ, రమాదేవి, పద్మిని, పూర్వ విద్యార్థులు ప్రభాకర్, రాజశేఖర్, సతీష్, శ్రీధర్, రాజు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని భట్టుగూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 2015–16బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శ్రీరాం దిలీప్‌యాదవ్, మధు, ప్రశాంత్, మల్లేశ్, శ్రీధర్‌చ వెంకట్, నగేష్,ఉపాధ్యాయులు సత్తిరెడ్డి, నర్సింహ, లక్ష్మారెడ్డి, ఉమారాణి, శోభారాణి పాల్గొన్నారు.


బీబీనగర్ : ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

## పాడి రైతులకు పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలి


మోత్కూరు : మాట్లాడుతున్న దడిపల్లి ప్రభాకర్


వలిగొండ : మాట్లాడుతున్న సత్తిరెడ్డి

భువనగిరి : పెండింగ్ పాల బిల్లులను రైతులకు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు అన్నారు. ఆదివారం మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన పాడి రైతుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాల బిల్లులు చెల్లించకపోవడంతో పాడి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కలెక్టరేట్ వద్ద నిర్వహించే ధర్నాకు పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ సమావేశంలో పాల సంఘం క్రాంతికుమార్, మాజీ చైర్మన్ జిట్ట సత్తిరెడ్డి, ఎల్లంల వెంకటేశం, మధు, రాజిరెడ్డి, నర్సింగ్‌రావు, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని పాలడుగు గ్రామంలో పాడి రైతులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 11న కలెక్టరేట్ ఎదుట పాడి రైతులతో నిర్వహించనున్న ధర్నా ను జయప్రదం చేయాలన్నారు. పాడి రైతులకు మదర్ డెయిరీ, విజయ డెయిరీ బకాయి పడిన రూ.85 కోట్లను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులకు ఉపాధి వనరుగా ఉన్న పాడి పరిశ్రమను పాలక ప్రభుత్వాలు క్రమ క్రమంగా నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, రైతులు దడిపల్లి సుదర్శన్, చంద్రయ్య, పబ్బు మత్స్యగిరి, వీరయ్య, పబ్బు మల్లిఖార్జున్, ముక్కాముల నర్సయ్య, శ్రీరాములు, శ్రీధర్ పాల్గొన్నారు.

వలిగొండ : పెండింగ్ పాల బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 11న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న మహా ధర్నాను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందడి సత్తి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని వెల్వర్తి, సుంకిశాల, గోలీగూడెం, పులిగిల్ల గ్రామాల్లో ని పాడి రైతులను కలిసి ధర్నాకు తరలిరావాలని కోరారు. పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించడానికి మదర్ డెయిరీ ఆస్తులను అమ్మవద్దన్నారు. ప్రభుత్వం పాడి తైతులకు ప్రత్యేక గ్రాంట్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వాకిటి వెంకట్ రెడ్డి, కొండె కిష్టయ్య, కలుకూరు ముత్యాలు, పాల ఉత్పత్తిదారుల సంఘా చైర్మన్లు బూడిది పాపయ్య, ఈ బూడిది లక్ష్మయ్య, తుమ్మల సత్యనారాయణరెడ్డి, కొలను ఆదిరెడ్డి, పార్వతం శ్రీశైలం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి


సమావేశంలో మాట్లాడుతున్న బాలరాజు

మోత్కూరు : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సీపీఎం మండల, పట్టణ కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. 23, 24, 25 తేదీల్లో గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కురుమేటి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, కూరెళ్ల నర్సింహ్మ, దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, సహారా, నర్సింహ పాల్గొన్నారు.

## ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి


ఎండిన వరి పొలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

చౌటుప్పల్ రూరల్: ఎండిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం డిమాండ్ చేశారు. మండలంలోని మందోళ్ల గూడెం గ్రామ పరిధిలో ఎండిపోయిన పంట పొలాలను ఆదివారం పలువురు బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాలు అడుగంటిపోయి పంటలు ఎండిపోతున్నాయన్నారు. ఎండిన పంటపొలాల వివరాలను సేకరించి ప్రభుత్వానికి అధికారులు నివేదిక ఇవ్వాలన్నారు. రాష్ట్ర మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, నాయకులు ఉడుగు యాదయ్య,బత్తుల జంగయ్య,చినుకని మల్లేశం,నెట్టు అంజయ్య,పగిళ్ల అంజిరెడ్డి,యాట సత్తయ్య,కట్ట కృష్ణ,కాయితి ముత్యాలు, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

### గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

మోత్కూరు : గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మాటూరి బాలరాజు డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన సీపీఎం మండల, పట్టణ కమిటీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 28న తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. 23, 24, 25 తేదీల్లో గ్రామాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కురుమేటి యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, కూరెళ్ల నర్సింహ్మ, దడిపల్లి ప్రభాకర్, మెతుకు అంజయ్య, సహారా, కందుకూరి నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### పెండిగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగు నీరందించాలి

చౌటుప్పల్ : మునుగోడు నియోజకవర్గంలో నెలకొన్న సాగునీటి సమస్యను పరిష్కారం కోసం పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని రైతుసంఘం జిల్లా నాయకుడు దోనూరి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో ఆదివారం జరిగిన రైతు సంఘం జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కరువు ప్రాంతంగా గుర్తింపుపొందిన మునుగోడుకు సాగునీరందించాలన్నారు. మూసీ కాలువను వెడల్పు చేసి చౌటుప్పల్, నారాయణపురం మండలాలకు నీటిని మళ్లించాలన్నారు. సాగు నీరందక ఈ ప్రాంత రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సమావేశంలో రైతుసంఘం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, చీరిక అలివేలు, దోడ యాదిరెడ్డి, తుమ్మల నర్సిరెడ్డి, చీరిక సంజీవరెడ్డి, గుంటోజు శ్రీనివాస చారి, కొండె శ్రీశైలం, పలువురు నాయకులు దితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఆలయ బ్రహ్మోత్సవాలు


స్వామివారి చక్రస్నానం నిర్వహిస్తున్న అర్చకులు


హోమంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఆదివారం స్వామివారి చక్రస్నానంతో ముగిశాయి. క ఉదయం హోమం, పూర్ణాహుతి, బలిహరణం, మహానివేదన, తీర్థప్రసాద వితరణ, పుష్పయాగం, ధ్వజావరోహణం, పండిత సన్మానం కార్యక్రమాలను నిర్వహించారు. మాజీ జెడ్పీటీసీ, ఆలయ నిర్మాణకర్తలు కోట మల్లారెడ్డి, పుష్పలత దంపతులు వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి, ఉత్సవకమిటీ గౌరవ అధ్యక్షుడు పాక నర్సింహా, భోగ చంద్రశేఖర్, గట్టు పాండురంగారెడ్డి, రంగ మధు, నూకల లింగస్వామి, కోట భూపాల్‌రెడ్డి, మట్టిపల్లి ఐలయ్య, వేణుగోపాలచారి, నవీన్, లింగస్వామి, దిలీప్, కోట సత్తిరెడ్డి, చంద్రారెడ్డి, కట్కూరు వెంకటేశ్, పురుషోత్తంరెడ్డి, కోట లత, చుక్క మంజుల, కర్నాటి భార్గవి, పట్నం పారిజాత, అర్చకుడు వంశీకృష్ణమా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని రేణికుంట పరిధిలో గల శ్రీగిరి సంకల్పసిద్ధి వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ఆదివారం ముగిశాయి. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్య ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. శ్రీవాగ్దేవి వాద్య సంగీత నృత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగేందర్ యాదవ్ శంకర్‌పల్లి బృందం కళాకారులు భరతనాట్యం, కూచిపూడి ప్రదర్శనలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు మెరిట్ స్కాలర్‌షిప్‌లు

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని సర్వేల్ గురుకుల విద్యాలయం పూర్వ విద్యార్థి మాదిరెడ్డి మాధవరెడ్డి సహకారంతో ఎంజీరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ నుంచి ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు మెరిట్ స్కాలర్ షిప్‌లు అందజేశారు. ఎస్. నందకుమార్‌కు రూ.25వేలు, ఎస్. స్వాతిక్ రూ.15వేలు, ఆర్ శ్రీదత్‌కు రూ.10వేలు, మరో 8మందికి రూ.వెయ్యి చొప్పున నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సతీష్‌కుమార్, సత్యనారాయణ, రాజశేఖర్‌రెడ్డి, మల్లేశం, మహేశ్వర్, శ్రీనివాస్. వివేక్, పురషోత్తం, వెంకట్‌రెడ్డి, సంపత్‌కుమార్ పాల్గొన్నారు.

## మంచు.. మండుటెండ

- వేసవిలో వింత వాతావరణం


పొగమంచులో పొలంలో పనిచేస్తున్న రైతు

భూదాన్‌పోచంపల్లి : జిల్లాలో ఒకవైపు మంచు, మరోవైపు మండుటెండతో వింత పరిస్థితి నెలకొంది. ఆదివారం భూదాన్‌పోచంపల్లి మండలంలోని గౌస్‌కొండ, ఇంద్రియాల, శివారెడ్డిగూడెం, దంతూర్ గ్రామాల్లో తెల్లవారుజామున దట్టమైన పొగమంచు కప్పుకుంది. తుంపరుల చలటి గాలితో వాతావరణం ఆహ్లాదకరంగా మారింది. పొగమంచు వల్ల దారి కన్పించకపోవడంతో వాహనదారులు లైట్లు వేసుకొని ప్రయాణించారు. అలాగే రైతులు సైతం పొగమంచులోనే పొలాల వద్ద పనులు చేశారు. ఇదిలా ఉంటే పగటి ఉష్ణోగ్రతలు పెరిగిపోవడంతో మధ్యాహ్నం వేళ ఉక్కపోతతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు అర్ధరాత్రి ఉష్ణోగ్రతలు కనిష్టస్థాయికి చేరి చలితో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఇలా గత కొద్దిరోజులుగా వేసవిలో వింత వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రజలు చర్చించుకొంటున్నారు.


గౌస్‌కొండకు వెళ్లే రోడ్డును కమ్మేసిన పొగమంచు


మధ్యాహ్న సమయంలో నిర్మానుష్యంగా ఉన్న ముక్తాపూర్ గ్రామ ప్రధాన కూడలి

### ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ఆదివారం పదవ తరగతి విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఎస్ ఎఫ్‌ఐ మండల అధ్యక్ష, కార్యదర్శులు ప్రకాష్, శ్రీనివాస్, మధు, శ్రావణ్, దివ్య, ప్రవళ్లిక, ప్రసన్న, వరుణ్‌సాగర్, వెంకట్, నవీన్ పాల్గొన్నారు.

### బడ్జెట్‌లో యువజన రంగానికి అధిక నిధులు కేటాయించాలి

చౌటుప్పల్ : రాష్ట బడ్జెట్‌లో యువజనరంగానికి అధిక నిధులు కేటాయించాలనిడీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధుకృష్ణ, ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. 2023లో జరిగిన ఎన్నికల సమయంలో యువతకు అనేక రకాల హామీలను ఇచ్చి ప్రస్తుతం వాటిని పట్టించుకోకుండా వదిలేశారని ధ్వజమెత్తారు. సమావేశంలో గుద్దేటి సూర్జిత్, ఎండీ.ఖయ్యూం, ఎండి.ఖలీల్, సురేష్, నరేష్, కిరణ్, రాజు, కిషోర్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని రెడ్లపాకకు చెందిన జువ్వగాని శ్రీను గౌడ్ ఇటీవల మృతి చెందాడు. వలిగొండ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న చిన్ననాటి మిత్రులు ఆదివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ. 61వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ సలీమ్ పాష, ఏడవెల్లి అనిల్, పోతుగంటి శేఖర్, కాసులసంజీవ, రాస శ్రీశైలం, దండ శ్రీను, చిర్ర చంద్రి, దేశపాక అశోక్, వడ్డేపల్లి విజయ్, కొల్లోజు శ్రీనివాస్, వెంకటేశ్, పాల్వంచ గణేష్, సిరికొండ శ్రీను, దేశపాక సుదర్శన్, దంతూరి విజయ్, దంతూరి నర్సింహ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నోముల లక్ష్మమ్మ ఇటీవల మృతి చెందింది. కాంగ్రెస్ నాయకుడు కందిమల్ల గోపాల్ రెడ్డి ఆదివారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన ఎలగందుల బుచ్చమ్మ, ఎలగందుల లక్ష్మమ్మ, ఎలిమినేటి యాదయ్య, ఆరే శంకరయ్య, తుక్కాపురం గ్రామానికి చెందిన చెరుకు అండాలు ఇటీవల మృతి చెందారు. కేహెచ్‌ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మృతుల కుటుంబాలకు రూ. 5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, గడ్డం దశరథగౌడ్, యాస ఇంద్రారెడ్డి, కోరె భిక్షపతి, మాజీ ఎంపీటీసీ యాస కవిత పాల్గొన్నారు.

మోత్కూరు : మండలంలోని పాడిచేడు గ్రామానికి చెందిన జిట్ట వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. పేలపూడి చౌదరి బ్రదర్స్ ఆదివారం వెంకటయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పేలపూడి బ్రదర్స్ సత్యనారాయణ చౌదరి, వెంకటేశ్వర్లు, మధు, అంజయ్య, ధీటి సందీప్, జిట్ట లక్ష్మయ్య, కప్పె మల్లేష్, జిట్ట అంజయ్య, యాదగిరి, తోట మల్లేష్ పాల్గొన్నారు.